527) దేశి

ప॥ ఆఐడి బెట్టక మాతో నానతీవయ్యా। మీఅరాదు ఇచ్చకపు మీవారమే నేము॥

చ॥ చుట్టరికము సేసుక సుద్దులెల్ల జెప్పేవు। నెట్టన నీ రచనలు నిజమా యిది।
చెటాపట్టాలు పట్టుక సిగ్గులు విడిపించేవు। నట్టనడుమని వెల్ల నమ్మవచ్చునా॥

చ॥ సారెసారె నియ్యరాని చనవులెల్లా నిచ్చేవు। కోరి యివెల్లా నియ్యకో లవునా।
పేరడిగా ననుపులే పెనచేవు నాతోను। సారెకు నిటువలెనే సతములయ్యేవా॥

చ॥ పరపుపై బవళించి బాసలెల్లా జేసేవు। అరసే నింకొక్కమాటు అవునా యిది।
యిరవై శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె। మురిపెముతోడుతను మొక్కుదునా యిందుకు॥